క్లుప్తంగా

విద్యార్థులు సరైన మార్గాన్ని ఎంచుకోవాలి

వినుకొండ: పదవ తరగతి ఉన్నత విద్యను అభ్యసించేందుకు సరైన మార్గం ఎంచుకోవాలని ప్రముఖ మోటివేటర్ ఫణికుమార్ అన్నారు. పట్టణంలోని కస్తూర్భాగాంధీ గురుకుల పాఠశాలలో ఐదు మండలాల కస్తూర్బ గురుకుల పాఠశాలలో పదో తరగతి పూర్తయిన విద్యార్థినులకు ఆయన అవగాహన కల్పించారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పని ఇష్టంగా చేయాలని చిన్న చిన్న విషయాలకు భావోద్వేగానికి లోను కాకూడదని ఎంచుకున్న వృత్తిలో అంకితభావంతో పని చేసే జీవితంలో స్థిరత్వాన్ని సాధించాలని ప్రముఖుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధిలో పయనించాలని అన్నారు. ఇష్టమైన రంగా నేర్చుకొని అందులో ఉపాధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమతుల ఆహారం తీసుకోవాలి

నూజెండ్ల: సమతుల్యమైన ఆహారం తీసుకోవటం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ములకలూరు ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి బి.మహాదేవ్ అన్నారు. శనివారం మండలంలోని కొత్త కొత్తపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే పోషకాహారం తీసుకోవటంతో పాటు నిత్య జీవితంలో సీజనల్ వారిగా అందుబాటులో ఉండే పండ్లు తీసుకోవాలన్నారు. ఆయుర్వేద సిబ్బంది లీలావతి, గంగమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ ట్రాక్టర్ ఢీకొని యువతికి గాయాలు

నరసరావుపేటటౌన్: మున్సిపాలిటీ ట్రాక్టర్ ఢీకొని యువతికి తీవ్రగాయలైన సంఘటన శనివారం పట్టణంలో చోటుచేసుకుంది. టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రోడ్డు పక్కన నిల్చొని ఉన్న యువతిని మున్సిపాలిటీ చెత్త సేకరించే ట్రాక్టర్ ఢీకొంది. ఈ సంఘటనలో యువతికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాధితురాలిని సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హైమారావు తెలిపారు.

అద్దె చెల్లింపు విషయంలో వివాదం

నరసరావుపేట టౌన్: అద్దె చెల్లించే విషయంలో యువకుడిపై ఇంటి ఓనర్ కుమారుడు దాడి చేసిన సంఘటన శనివారం పట్టణంలో చోటు చేసు కుంది. టూ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. బరంపేటకు చెందిన జి.వెంకటేష్ బరంపేటలో అద్దెకుంటున్నాడు. అద్దె చెల్లింపు విషయంలో అతనిపై ఇంటి ఓనర్ కుమారుడు కిషోర్‌కు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో వెంకటేష్ పై కిషోర్ కర్రతో దాడికి పాల్పడ్డాడు. సంఘటనలో తల భాగానికి తీవ్రంగా గాయాలు కావడంతో క్షతగాత్రుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడిచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హైమారావు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రూ.10 వేలు జరిమానా

నాదెండ్ల: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో యువకుడికి చిలకలూరిపేట న్యాయస్థానం రూ.10 వేలు జరిమానా విధించిన సంఘటన శనివారం జరిగింది. నాదెండ్ల ఎస్సై జి పుల్లారావు తెలిపిన వివరాల మేరకు గణపవరం గ్రామానికి చెందిన చాగంటి నాగశ్రీనివాసరావు ఈ నెల 16న రాత్రి 10 గంటల సమయంలో పూటుగా మద్యం సేవించి ద్విచక్రవాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో అతన్ని కోర్టుకు హాజరుపరచగా, చిలకలూరిపేట న్యాయస్థానం రూ.10 వేలు జరిమానా విధించింది.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

నరసరావుపేట: స్థానిక సత్తెనపల్లిరోడ్డులో ఉన్న ఆవులు సత్రం ప్రక్కన కత్తవ చెరువు కాలువ, చెరువు భూమి ఆక్రమించి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ తొలగించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు ఆర్డీవో కె.మధులతకు వినతి పత్రం అందజేశారు. ఆక్రమణ తొలగించాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని కోరారు. ఆర్డీవో స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారికి వెంటనే ఆ ఏరియాకి వెళ్లి పరిశీలించి నిర్మాణాలు తొలగించాలని ఆదేశించారని నాయకులు తెలిపారు. అదేవిధంగా త్వరలో డ్రైనేజీ కాలువలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామని హామీ ఇచ్చారన్నారు. పీడీఎం సీనియర్ నాయకులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్‌వలి, జి.రామకృష్ణ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు వి.కోటనాయక్, ఆర్‌టీఏ కార్యకర్త వసంతరావు పాల్గొన్నారు.

అమరావతికి బస్సు ఏర్పాటు చేయండి

నరసరావుపేట: స్థానిక ఆర్టీసీ డిపో నుంచి అమరావతి సచివాలయంకు నేరుగా బస్సు ఏర్పాటు చేయాలని పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు కుంచాల స్వామి కోరారు. ఈ మేరకు శనివారం డిపో ఆవరణలోని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.మధుకు వినతిపత్రం అందజేశారు. నరసరావుపేట నుంచి నిత్యం అనేకమంది సచివాలయంలో పని ఉండి వెళుతున్నారని, వారందరూ గుంటూరులో మరో బస్సు మారి సచివాలయంకు చేరుకుంటున్నారన్నారు. ప్రజల ఇబ్బందులు తీరేందుకు ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత కోసం..

- పలుచోట్ల ర్యాలీలు, ప్రదర్శనలు
- పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులతో జరిగే నష్టాలపై అవగాహన

యడ్లపాడు: మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా 'ఈ-వేస్ట్' తొలగింపు చర్యలు శనివారం చేపట్టారు. గృహాల్లో పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యడ్లపాడు మండల ప్రత్యేక అధికారి బాలసుబ్రమణ్యం, ఎంపీడీవో బి హేమలతాదేవి, ఈవోపీఆర్డీ షేక్ జాకీర్‌హుస్సేన్ చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ-వేస్ట్ సేకరణ కేంద్రం ప్రత్యేక కౌంటర్‌ను యడ్లపాడు గ్రామంలో ఏర్పాటు చేశారు. అన్ని పంచాయతీల గృహాలకు వెళ్లి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు 80 కేజీలు ఈ-వేస్ట్ కేంద్రానికి అప్పగించినట్లు అధికారులు తెలిపారు

ఈపూరు మండలంలో...

ఈపూరు(శావల్యాపురం): ఈపూరు మండలంలోని గుండేపల్లి గ్రామ పంచాయతీలో స్వర్ణా ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి ముంద్రు మనోహర్ తెలిపారు. మాజీ సర్పంచ్ కాసరగడ్డ మల్లిఖార్జున రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూజెండ్లలో....

నూజెండ్ల: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాలు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో శనివారం నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి వరదా సుబ్బారావు తెలిపారు. ఈసందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వరదా సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకట స్వామి, ఎంపీడీవో పావులూరి ఉమాదేవి, ఈవోపీఆర్‌డీ రబ్బానీ, పంచాయతీరాజ్ ఏఈ అల్లాభక్షు, ఏపీవో ఆంజనేయరాజు పాల్గొన్నారు.

రూరల్ పరిధిలో....

నరసరావుపేటరూరల్: పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళీ తెలిపారు. మండలంలోని ములకలూరు గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మురళీ, ఈవోపీఆర్‌డీ నాగానంద్, ఏపీఎం భరత్ తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో....

చిలకలూరిపేట: ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ప్రమాదమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి ఎన్ఆర్‌టీ సెంటర్ వరకు స్వచ్ఛత ర్యాలీ శనివారం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛతా- శుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు, డీఈఈ షేక్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో శనివారం స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివత్స్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎండీవో కె.మ్యాథ్యూ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం స్వచ్ఛత దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. ఇ-వ్యర్థాలు, వాడేసిన విద్యుత్ పరికరాలు, టెలివిజన్లు, సెల్‌ఫోన్లు వంటి వాటిని పారవేయకపోతే ప్రమాదకరంగా మారుతాయన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సతీష్, ఎపిఓ ప్రసాద్, గ్రామ సర్పంచ్ టి. జయమ్మ, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ : స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీరాములురెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటరవి, ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు, ఎస్‌బీఎం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రావు, ఏపీవో నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు జిలానీ, ఎలీషా, సుబ్బారెడ్డి, సిబ్బంది సిరిల్, వర్మ, శ్రీచరణ్, మన్సూర్ తదితరుల పాల్గొన్నారు.



చెంఫీజ్‌ఖాన్‌పేటలో అవగాహన కల్పిస్తున్న బాలసుబ్రమణ్యం

నాదెండ్లలో...

నాదెండ్ల: గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలని డీఎల్‌పీవో వీవీఎం లక్ష్మణరావు చెప్పారు. మండల కేంద్రమైన నాదెండ్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దినోత్సవం నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, స్థానిక అధికారులతో కలిసి స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మొగిలి నాగలక్ష్మి, తహశీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో స్వరూపరాణి, ఏవో హరిప్రసాద్, ఉపాధిహామీ పథకం ఏపీవో ఎం రామారావు, వెలుగు ఏపీఎం రమేష్, ఈవోపీఆర్డీ లక్ష్మీ నిర్మలకుమారి, పంచాయతీ కార్యదర్శి మక్కెన సుబ్బారావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శాంతకుమారి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ఈ-వెస్ట్ నివారణపై దృష్టిసారించాలి

నరసరావుపేట రూరల్: ఈ-వెస్ట్ నివారణపై దృష్టి సారించాలని ఏపీ పొల్యూషన్ బోర్డ్ సైంటిఫిక్ ఆఫీసర్ వై.అనిల్‌కుమార్ తెలిపారు. నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ-వెస్ట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరైన అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వేగంగా ఈ-వెస్ట్ పేరుకుపోతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మిట్టపలి రమేష్‌బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, అకడమిక్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అనిల్‌కుమార్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం

బొల్లాపల్లి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి బొల్లాపల్లి మండలం పమిడిపాడు గ్రామాన్ని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ షణ్ముఖకుమార్, అదనపు కమిషనర్ జి. శివప్రసాద్‌లు శనివారం సందర్శించారు. ఉపాధి కూలీలు, రైతులతో చర్చించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి కూలీలకు కల్పిస్తున్న పనుల గురించి వివరించడమైందని జిల్లా డ్వామా పీడీ ఎం. సిద్ధలింగ మూర్తి తెలిపారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం వలన లబ్ధిపొందేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వలసలు నివారించి కూలీలకు ఇబ్బడిముబ్బడిగా పనులు కల్పించేందుకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు. సన్న, చిన్నకారు రైతులకు ఈ పథకంలో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహకం, పశువుల వ్యర్థాల ద్వారా కంపోస్ట్ తయారీకి ఈ పథకం మేలు చేకూరుస్తుందన్నారు. వేసవిలో కూలీల సంఖ్య పెరగాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. కూలీలకు అధికంగా పనులు కల్పిస్తూ ఇంకుడుగుంతలు, సేద్యపు నీటి కుంటలు, కాలువలు, చెరువుల పూడికతీత పనులను విరివిగా కల్పిస్తున్నట్లు, కూలీల సంఖ్య పెరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మేలు చేకూర్చే పనులకు ప్రాధాన్యత ఉంటుందని, రైతులకు అభివృద్ధి పరంగా పలు రకాల పనులను ఈ పథకంలో చేర్చడమైందని పీడీ వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని గ్రామాల అభివృద్ధికి సద్వినియోగపరచుకోవాలని పీడీ సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ ఈ. బూసిరెడ్డి, ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పమిడిపాడులో ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పిస్తున్న ప్రతినిధి బృందం

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

తహసీల్దారు సురేష్ నాయక్

శావల్యాపురం: రెవెన్యూ అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఫిర్యాదులకు తావులేకుండా తమ విధులు బాధ్యతగా నిర్వహించాలని తహసీల్దారు యం.అర్జున్‌నాయక్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలు, వీఆర్‌ఏ, కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ గ్రామాల్లో వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్జీలు పెండింగ్‌లో లేకుండా సకాలంలో పరిష్కరించాలన్నారు. రెవెన్యూ ఉద్యోగులు సమయపాలన పాటించటంతో పాటు అర్జీలు తిరస్కరణ, అందుకుగల కారణాలు లబ్ధిదారులకు వివరించాలన్నారు. అర్జీదారుల నుంచి రూపాయి ఆశించకుండా పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. విధుల్లో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు. ఈ సమావేశంలో ఆర్ఐ చంద్రబాబు ఉన్నారు.

అభివృద్ధి పనులకు కసరత్తు

నూజెండ్ల: మండల కేంద్రమైన నూజెండ్ల మోడల్ స్కూల్‌ను మండల ప్రత్యేక అధికారి వరద సుబ్బారావు మండల స్థాయి అధికారులు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవరణలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలను తొలిగించాలని మండల విద్యుత్‌శాఖాధికారి సుధాకర్‌ను సూచించారు. అనంతరం పాఠశాలలో చేయు అభివృద్ధి పనులపై చర్చించారు. ఆయనతో పాటు పంచాయతీ రాజ్ ఏఈ అల్లా భక్షు, ఏపీవో ఆంజనేయరాజు, ఫీల్డ్ అసిసెంట్స్ గురవయ్య ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఉరుసు మహోత్సవం

చిలకలూరిపేటటౌన్: బొప్పూడి గ్రామంలోని హజరత్ సయ్యద్ బాజీబాబా గారి ఉరుసు మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉరుసు ఉత్సవంలో భాగంగా ఉదయం నుంచే సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు. గ్రామ సమీపంలోని బైపాస్ నుండి దర్గా వరకు భక్తుల రాకపోకలతో గ్రామం కళకళలాడింది. కులమతాలకు అతీతంగా బాజీబాబాను దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. వివిధ మొక్కులు చేసుకున్న వారు దర్గా వద్దనే స్నానాలు చేసి తమ మొక్కుల్ని తీర్చుకున్నారు. కార్యక్రమాలను దర్గా అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాలసైదా(బాబు) బాజీష హీద్ బ్యాటరీ వర్క్స్ షేక్ ఖాజా, సభ్యులు, గ్రామపెద్దలు పర్యవేక్షించారు.

విద్యార్థులు విద్యలో రాణించాలి

రొంపిచర్ల: విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకుని విద్యలో రాణించాలని ఎంఈవో డి.బ్రహ్మేశ్వరరావు అన్నారు. స్థానిక బొడ్రాయి సెంటర్లో గల మండల పరిషత్ ప్రాథమిక (న్యూ) పాఠశాలలో శనివారం 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభట(ఫేర్ వల్ ఫంక్షన్) జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో డి.బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పాఠశాలను వీడిపోతున్న 5వ తరగతి విద్యార్థులు పై తరగతులకు వెళ్ళిన ఇక్కడ ప్రాథమిక విద్యను నేర్పిన ఉపాధ్యాయులను మరువకూడదన్నారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాలను వీడిపోతున్న 5వతరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్‌నాథ్, ఉపాధ్యాయురాలు గృహలక్ష్మీ, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ నంబుల సాంబశివరావు, మాజీ ఛైర్మన్ పిడెం హుస్సేన్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో బ్రహ్మేశ్వరరావు

ముస్లింల శాంతి ర్యాలీని విజయవంతం చేయాలి

వైఎస్సార్ సీపీ నాయకుల పిలుపు

చిలకలూరిపేట: వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అంజుమన్ ఇస్లామియా, ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న శాంతి ర్యాలీకి తమ పార్టీ పూర్తిగా మద్దతు తెలుపుతోందని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి తెలిపారు. మాజీ మంత్రి విడదల రజిని నివాసంలో శనివారం వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనదని విమర్శించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం కాకుండా, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ పరం చేసేదిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని భారత అత్యున్నత న్యాయస్థానం కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిందన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ఇటువంటి చట్టాలను రద్దు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ సవరణ చట్టానికి పూర్తిగా వ్యతిరేకమని వివరించారు. సుప్రీంకోర్టులో కూడా ఈ చట్టానికి వ్యతిరేకంగా తమ పార్టీ వాజ్యం దాఖలు చేసిందన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి విడదల రజిని సూచనల మేరకు పార్టీ శ్రేణులు ఆదివారం ఉదయం కళామందిర్ సెంటర్ నుంచి నిర్వహిస్తున్న శాంతి ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ యాసుఫ్‌అలీ, షేక్ ఆదంవలి, బొప్పూడి సర్పంచ్ షేక్ రమేష్, నాయకులు దరియావలి, షౌకత్, దౌలత్‌ఖాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న షేక్ దరియావలి

జమ్మలమడుగు మేజరు కాల్వలో అభివృద్ధి పనులు

నూజెండ్ల: మండలంలోని జమ్మలమడుగు మేజరు కాల్వపై జరుగుతున్న అభివృద్ధి పనులను జలవనరుల శాఖాధికారి డీఈ వెంకట నారాయణ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా డీఈ మాట్లాడుతూ కాల్వకు ఇరువైపుల పిచ్చిమొక్కలు పెరగటం ద్వారా నీటి ప్రవాహనికి ఇబ్బందులు వాటిల్లి చివరి భూములకు నీటి సరఫరా కష్టంగా మారిందన్నారు. కాల్వకట్టలు మరమ్మతులు కోసం రూ. 25 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని రైతులకు మేలు జరిగేలా పనులు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆయనతో పాటు డీసీ ఛైర్మన్ నక్కా బుల్లిశ్వరరెడ్డి,జెఈఈ ప్రసన్నకుమార్ ఉన్నారు.



సంక్షిప్త వార్తలు

బాలసాహిత్యం నేటి తరానికి ఎంతో అవసరం

చిలకలూరిపేట టౌన్: నేటి సమాజంలో బాలసాహిత్యం అవసరత ఎంతో ఉందని బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి, కళాకారులు ఏవీ శివయ్య చెప్పారు. పట్టణానికి చెందిన బాలసాహిత్య రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబుకు ఇటీవల మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా బాలసాహిత్య భూషణ్ పురస్కారం ప్రదానం జరిగింది. పార్వతీపురంలోనీ సాహితీలహరి వారి బాలసాహిత్య ఉగాది జాతీయ పురస్కారం కార్యక్రమంలో భాగంగా అందుకున్న బుజ్జి బాబుకు శనివారం పట్టణంలో పౌర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చౌత్రా సెంటర్ ఉన్న వాసవీ జ్ఞాన మందిరంలో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని బుజ్జిబాబు రచనలు, ఆయన బాలసాహిత్యానికి అందించిన సేవల్ని కొనియాడారు. అనంతరం బుజ్జి బాబు దంపతుల్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం.రాధాకృష్ణ, బీజేపీ నాయకులు డి.పుల్లయ్య, పెన్షనర్ల సంఘం నాయకులు లంకా అదినారాయణరెడ్డి, వైఎంసీయే అధ్యక్షులు చుక్క విన్సెంట్‌పాల్, లోక్‌సత్తా పార్టీ నాయకులు భానుప్రసాద్, సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, శ్రీనునాయక్, యడ్ల సురేష్, బత్తుల విక్రమ్ తదితరులున్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్

చిలకలూరిపేట: విద్యతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని గుర్తించి ఉత్తమ లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని విద్యాభ్యాసం చేయాలని ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన హ్యాపీ స్కూల్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కృష్ణానగర్‌లో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు విద్యాసామగ్రి, స్వీటు బాక్సు లు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ తరగతి గదుల్లోనే నిర్మితమౌతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యాప్రమాణాలు ప్రైవేటు పాఠశాలల్లో ఉండవన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి, సభ్యులు టి.లలిత, దండా రమాదేవి, బచ్చు సీతారత్నం, దయామయి, స్కూల్ హెచ్ఎం విజయరామ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

యడ్లపాడు: మండలంలోని బోయపాలెం గ్రామంలో శనివారం పర్యావరణ పరిరక్షణపై భారీ ర్యాలీ జరిగింది. గ్రామం పరిధిలోని స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల నుండి గ్రామంలోని వీధుల్లో బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకొని 'స్వచ్ఛ గ్రామం - ఆరోగ్యమైన జీవితం', 'నీటి సంరక్షణ - భవిష్యత్ రక్షణ' వంటి నినాదాలతో గ్రామస్తులను చైతన్య పరచారు. పరిశుభ్రత, నీటి నిల్వ, ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వేస్ట్ కలెక్షన్ సెంటర్లకు వ్యర్థాలను పంపించడం వంటి ప్రాధాన్య అంశాలను కూడా విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దాసరి ప్రభాకర్ మాట్లాడుతూ 'పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతగా ప్రజలు గుర్తించాలన్నారు. ప్రాథమిక దశ నుండే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించే అవకాశం ఉంటుందన్నారు.' చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'రన్ ఫర్ జీసస్'

చిలకలూరిపేటటౌన్: పట్టణంలో ఆదివారం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మరణాన్ని జయించిన దైవ కుమారుడు ఏసుక్రీస్తు పునరుద్ధాన సందేశాన్ని మానవాళికి తెలియజేసేందుకు నియోజకవర్గస్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు కన్వీనర్ మేకతోటి నారాయణమూర్తి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రార్థనలతో ప్రారంభమైన ఈ శాంతియుత ఆధ్యాత్మిక ర్యాలీ, అడ్డ రోడ్డు సెంటర్, విజయ బ్యాంకు, నరసరావుపేట సెంటర్, భాస్కర్ సెంటర్, చౌత్రా సెంటర్, రూరల్ పోలీస్ స్టేషన్, కళామందిర్ సెంటర్, గడియార స్తంభం సెంటర్ మీదుగా సాగి రాగన్న పాలెం వద్ద ముగిసింది. మార్గమధ్యలో కూడళ్ల వద్ద పలువురు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి 'రన్ ఫర్ జీసస్' ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు నందమూరి క్రిస్టర్, పాస్టర్ నీలం థామస్, నూతలపాటి అబ్రహం, గుమ్మడి కోటేశ్వరరావు, టి.రత్నకుమార్, నాగండ్ల పాల్, బసికాపురం అబ్రహం, జ్ఞానయ్య, వసురాజు, పుల్లగూర సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరంభమైన ఆరాధన ఉత్సవాలు

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో వేంచేసియున్న వీరబ్రహ్మేంద్ర విజ్ఞాన సేవాశ్రమంలో పీఠాధిపతి బ్రహ్మదాసు నాయణ ఆరాధన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభించారు. వేద పండితులు పూసపాటి నాగేశ్వరరావు శాస్త్రి, కోట వీరభద్రచారి, ఉమామహేశ్వరశర్మ సారధ్యంలో దంపతులచే హోమాలు, అర్చనలు, అభిషేకాలు విశేషపూజలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్నటువంటి శివాలింగం నందీశ్వరుడు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది యలవర్తి శ్రీనివాసరావు, సెక్రటరీ దేసు మల్లిఖార్జునరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి.. వ్యర్థాలు సేకరించి...

రొంపిచర్ల: మండలంలో కొత్తపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేతాజీ గ్రూప్ స్కాట్ విద్యార్థులచే పాఠశాలలో శ్రమదానం జరిగింది. ఈ- వేస్ట్, వ్యర్థ పదార్థాలను సేకరించి పాఠశాల బయట వేయడం జరిగింది.

అగ్నిమాపక వారోత్సవాలు

వినుకొండ: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 6వ రోజు పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్ర అధికారి బి.నాగేశ్వరరావు, సిబ్బంది హాస్పటల్స్‌లో సంభవించే అగ్ని ప్రమాదాలను ఏవిధంగా అరికట్టాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సిబ్బంది కె. శ్రీనివాసరావు, ఎస్‌వీ రమణారెడ్డి, కె.రవికుమార్, ఎస్. కేశవబాబు, జి.ప్రభాకరరెడ్డి, ఎం.కోటేశ్వరరావు, ఎస్‌కే మస్తాన్, ఎం.మల్లికార్జునరావు, జి.రామకృష్ణారావు, పి.బాషాఖాన్, డి.మస్తాన్‌వలి, ఎ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి

చిలకలూరిపేటటౌన్: పట్టణంలోని సుగాలీకాలనీలో అగ్నిమాపక వారోత్సవాలను శనివారం నిర్వహించారు. కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అగ్ని ప్రమాదాలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న ప్రమాదాలు వాటిని అదుపులోకి ఎలా తీసుకురావాలనే అంశాలను ఆస్పత్రి సిబ్బందితో పాటు స్థానిక ప్రజలకు చేసి చూపించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ ఎస్ కుమార్‌రెడ్డి, ఎల్ఎఫ్‌లు జి.వెంకటేశ్వర్లు, ఎస్ వెంకయ్య, భాస్కర్ బాబు, ఎఫ్ఎం ఈ పూర్ణచంద్రరావు, హెచ్‌జి కేఎస్ఆర్ కృష్ణ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

శావల్యాపురం: ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు పాఠ్యపుస్తకాల బోధనతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో మద్దికుంట సాంబశివరావు అన్నారు.శనివారం శ్రీరామా పబ్లిక్ స్కూల్లో ప్రీ ప్రైమరీ విద్యార్థుల స్నాతకోత్సవం (గ్రాడ్యుయేషన్) కార్యక్రమం ఉత్సాహభరితంగా కోలాహలంగా నిర్వహించారు.

ఈసందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల చేత విద్యతో పాటు తగిన శారీరక శ్రమను కూడా అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ చేతివ్రాత నిపుణులు సోమేపల్లి సీతారామయ్య,పాఠశాల కరస్పాండెంట్ కనగాల వెంకట రామ మోహన్‌చందు, ప్రిన్సిపాల్ కె.రత్నకుమారి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నరసరావుపేట డివిజన్
99122 25439 (నరసరావుపేట)
90105 83302
90102 03704 (చిలకలూరిపేట)
97054 44152 (వినుకొండ)
Office mail : sakshigntadvt@gmail.com